# వీక్‌నెస్

## వేదుల సత్యనారాయణ

"వర్ణింప నలవికాని అందాలు — అంతరంలో నిక్షిప్తమై, హృదయాన్ని తియ్యని బాధకి గురిచేస్తూ— స్మృతిపథంలో అనుక్షణం చరిస్తూ జీవితాంతం మధురానుభూతులుగా మిగిలిపోతాయి..."

నైతిక నా ఎదుటపడినపుడల్లా నాకది నిజమేననిపిస్తుంది.

అందానికి స్పందించని హృదయము—

అనుభూతి మిగల్చని అనుభవము— బహుశా ఈ సృష్టిలో అరుదేమో!

ఏది ఏమైనా నైతిక ప్రతీ కదలిక నా హృది స్పందనకి ఆయువు— నా జీవన సరళికి ఒకానొక హేతువు.

ఆమె పెదవి అంచునుండి వెలువడె పలుకులు నాపై చిలకరించబడిన స్వాతి చినుకులు.

ఆమె కనుకొలకుల నుండి జాలువారె వలపుతూపులు నా ఎదను 'గిలి' పెట్టె సుమబాణాలు.

అన్నీ— నైతిక ఎదురయినపుడల్లా— నాలో ఉప్పొంగే భావతరంగాలు. ఆ భావాలకు అక్షరరూపం కూరిస్తె ఇలాగే ఒక కావ్యం రూపుదిద్దుకోవచ్చు.

అయితే నేను ఒక హెడ్‌మాస్టరుగా అంతకంటె ఎక్కు దూరం పోలేను. నిజానికి నైతిక ఆ స్కూలులో టీచరుక్రింద జాయిన్ అయిన దగ్గర్నుంచి నాకు అగ్ని పరీక్ష మొదలయ్యిందనే చెప్పాలి.

ఆ స్కూలుకి హెడ్‌నైన నాకు ఆ వలపువాకిళ్ల ముంగిట మోకరిల్లి, మౌనగీతాలు ఆలపించె మదిని అదుపు పెట్టడానికి నానా తంటాలు పడవలసి వస్తోంది.

వయస్సుమళ్లిన బ్రహ్మచారికి వలపు వరద తాకిడి ఉండదు. వయస్సులోని బ్రహ్మచారి వలపు వరదల సుడిగుండంలోపడి లోతు ఎరగని అగాధంలో కూరుకుని, అనంతమైన అంధకారంలో కొట్టుమిట్టాడ్డం సహజం.

ఈ పరిస్థితి నాకు అగమ్యగోచరంగా ఉంది.

ఎదుట నిలబడిన కన్నె — లేప్రాయన్ని 'ఎర'గా వేసినా — ఏమీ చెయ్యలేని స్థితి నిజంగా మగాడికి ఒక సవాలే!

నైతిక చేరిన క్షణం నుండి తనని గమనిస్తూనే ఉన్నాను.

నవ్వకుండానె — చిరునవ్వుతో విచ్చుకున్న ట్లుండే పలుచని అధరాలు—

మాటలతో పోటీపడి అభినయించే విశాల నయనాలు—,

మగవాడి హృదయాన్ని కల్లోలపరిచె ఒదిగున్న ఎదచాటు బరువులు—,

ఇవే, ఆ సుగాత్రి తెలుగు టీచరుగా 'అప్పాయింట్' అవడానికి అనుకూలించిన 'అపురూపమైన' అర్హతలు.

అయితే అవే నాపాలిట శాపాలయ్యాయి.

రోజూ పావుగంట లేదా అరగంట ఆలస్యం—

అదేమిటన్నట్లు చూస్తే నా చూపులు జారిన పమిటంచు చివరలో ఉప్పొంగిన 'ప్రకృతి' లోతుల్లోకి చిక్కుకుపోయేవి.

చీరకట్టు పైగా— తూర్పున తొంగిచూచే వేగుచుక్కలా పొడుచుకొచ్చిన బొడ్డుని చూసి — మందలించాలనుకున్నా పెదవులు తడిఆరి, తపనతో తడబడేవి.

ఇంతకూ ఏమీ ఎరగనట్టే — అసలేమీ జరగనట్టే, చటుక్కున చనువుతో చిరునవ్వు పూవులను అలవాలకగా ఎదపై జల్లి "సారీ సర్... కాస్త... ఆలస్యం" అంటూ సెక్సీ తనాన్ని రంగరించినదిలె తియ్యని పలుకులు 'నన్ను నా నుండి దూరం చేసేవి'.

వెళుతూ... వెళుతూ.. ఏమీ అనలేక 'ఎక్కడో చూస్తూ నీళ్లు నములుతొన్న నాకేసి ఓ వాలు చూపు విసిరి — విలాసంగా కదిలిపోయేది నైతిక.

మరుక్షణం కంటి ముందు అందమైన దృశ్యం కరిగిపోగా ఆ శూన్యంలో ఏదో వెతుకుతూ ఆ గదిలో ఒంటరిగా నేను మిగిలేవాడిని.

ఆ వాలుచూపులు సుమబాణం గుండెల్లో మదన తాపాన్ని రగిల్చింది.

ఆ కొంటె పలుకులు ననవాదుల్ని సప్తస్వరాలు పలికించాయి.

ఆ చిలిపి చేష్టలు ఊహలకి ఊపిరిపోసాయి.

అంతటితో సరికాలేదు.

వెలగడిచెసరికి 'చనువు' చెలిమలకట్ట దాటనే దాటింది.

చూపులు ఇపుడు బాసల ఊసులకు నిలయాల య్యాయి.

మాటలిపుడు మంతనాలకు మారు రూపమ యినాయి.

అయినా 'అసలు వ్యవహారం' అనుడదూరంలో ఉండే వెక్కిరించేది.

నేను కూడా చనువు పెంచుకుని చరిద్దామంటే 'హోదా' అడ్డం. అలాగని 'మడి'గట్టుకుని కూర్చుందామంటే లొంగని వయస్సు.

'మధ్యలో నేను నలుగుతూ — నాకు నేను ఆ అందానికి నైవేద్యంగా మారాను'

ఆకలితో అలమటించే వాడికి— అన్నం, తనే ఎదురయ్యిందని — ఆడగాలికి ఆరాటపడే వయస్సులో 'అందం' తనే ఆహ్వానించడం నా వరకు నాకు అపురూపంగానే ఉంది.

కానీ ఎదురయిన 'అందాన్ని' ఆస్వాదించడానికి నా 'అధికారం' అడ్డుగా నిలుస్తుందని నేనెపుడూ ఊహించలేదు.

తను చూపిస్తున్న చనువు — నరాల్లో అలజడి కలిగిస్తున్నా— సమాజం కోసం నాలో నేను నీరుగారిపోతున్నాను.

అయితే—

ఆ అడ్డు కూడా త్వరలోనే 'ఉఫ్'మని ఊదేసినట్లు పోయింది.

ఇది కూడా నేను ఊహించనిదే!

ఇలా ఊహించనివి జరగటమే జీవితమేమో!!

వారం రోజుల తర్వాత నన్ను మరో ఊరు స్కూలుకి బదిలీ చేస్తూ 'ఆర్డర్సు' వచ్చాయి.

నాలో రెట్టింపు ఉత్సాహం.

ఆరోజుదాకా నాలో అదిమిపెట్టిన ఆవేశం ఒక్కసారిగా కట్టలుతెంచుకుంది.

అంతర్గతంగా — బలవంతంగా నొక్కిపట్టి — బుజ్జగిస్తున్న పురుషుడు ఒక్కసారిగా ఒళ్లు విరుచుకున్నాడు.

ఆ క్షణం నుంచి నేను స్వేచ్ఛా జీవిని. అధికారమనె బరువు, హోదా అనే బాధ్యత ఇపుడు లేవు.

ఇక ఈ సమాజానికి 'లొంగి' ఉండవక్కరలేదు.

అవకాశం వచ్చింది — ఇక దాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

ఈసారి నైతిక ఎదురయితే 'రైవ్' చూపి —



'ఎప్పాయింట్‌మెంట్'ను అడిగిపుచ్చుకుందామని ధృఢంగా నిర్ణయించుకున్నాను.

బహుశా ఈపాటికి ఈ విషయం తనకీ తెలిసే ఉంటుంది.

అయినా నైతికకి తెలియాలనే కదా తన 'ట్రాన్స్‌ఫర్' విషయాన్ని ప్యూన్ చేత స్టాఫ్ అందరికీ ప్రత్యేకంగా తెలియబరచాడు.

పరోక్షంగా తనకి 'ఇంటిమేట్' చెయ్యడమేగా! 'లైన్‌క్లియర్'ని స్పష్టపరచడమేగా!

ఉన్నట్లుండి— ఒక్కసారిగా, నా బల్లమీదున్న 'బెల్' ఆగకుండా అదేపనిగా రింగ్ అవడంతో ఉలికిపాటుగా తలతిప్పి ఎదురుగా చూశాను ఆలోచనలను కట్టిపెట్టి.

ఎదురుగా నైతిక! ఎపుడొచ్చిందో తను మరి!

అదోలా నాకేసి చూస్తూ— ఆశ్చర్యంగా అంది. "గుడ్ మార్నింగ్... సార్...!" అతిమామూలుగా అని, తలవంచుకుని 'రిజిస్టర్'లో సంతకం పెడుతున్న తనకేసి అలా చూస్తుండిపోయాను.

కారణం— ఎప్పటిలా కాకుండా— చాలా సాదాగా— నిండుగా ఒంటినిండా చీరతో అతి మామూలుగా అలంకరించుకుని, ఒక్కమాటలో చెప్పాలంటే 'బాపూ' సినిమాలోని హీరోయిన్‌లా నిలబడిన ఆమె తీరు అసలు 'ఈమె—ఆమె'నా అన్నంత సంశయంలో పడేసింది.

"హలో! ఏమిటి — కొంచెం ఆలస్యమయినట్లుంది— నీకోసం ఇందాకట్నుంచి ఎదురుచూస్తున్నాను తెలుసా!" సాధ్యమైనంత మృదువుగా అన్నాను.

కళ్లెత్తి నావైపు చురుగ్గా చూసింది. ఎపుడూ ఆఫీసు లైఫ్‌లో అంత 'ఓపెన్'గా మాట్లాడని నేను అలా అడిగేసరికి — బహుశా కంగారుపడిందేమో!

ఇన్నాళ్లు తనెంత చనువు చూపించినా బాధ్యతగల ఒక అధికారిగా సముయామనుగుణంగా ప్రవర్తించాను. ప్రస్తుతానికి ఆ అవసరమే లేక పోయింది.

నైతిక కంగారుని నేను పట్టించుకోకుండానే తన కళ్లల్లోకి సూటిగా చూసే ప్రయత్నం చేస్తూ "ఈరోజు సాయంత్రం సినిమాకెడదాం. విషయాలు అక్కడే మాట్లాడుకుందాం. బస్టాండ్ దగ్గరకి వచ్చెయ్" చిలిపిగా కన్నుగీటుతూ— తగ్గు స్వరంలో చెప్పాను.

కళ్లు చిట్లించి చూసింది నావైపు.

"సారీ సర్... నాకు పనుంది" ఎటో చూస్తూ పుల్లవిరుపుగా అంది.

ఎందుకో గొంతులో ఏదో అడ్డుపడ్డట్లయ్యింది. నోరు ఠపీమని మూతపడింది.

కానీ— అంతలోనే తమాయించుకుని "...ఆ 'పనే'గా...అదేదో...ఇక్కడేకానిద్దాం...ఇద్దరం..." కన్విన్స్ చేస్తూ చెప్పాను.

"చూడండి... సార్... నేను... మీరనుకున్నంత 'ఇది' కాదు".

తనని ముగ్గులోకి లాగి... చివరికి నీ వాక్యాలు... అదీ శ్రీరంగనీతులు వల్లిస్తోంది.

అరికాలిమంట నెత్తికెక్కింది నాకు.

"డోంట్ బి... సిల్లీ..." కొంచెం కటువుగా అన్నాను.

"సిల్లీగా ఉంది మీ ప్రవర్తన!"

"మరి ఇన్నాళ్లు...!" అర్థంకాని సందిగ్ధం మాటలు దొరక్క ఆగిపోయాను.

"అరటిపండులో— తొక్కపారేసి — లోపలి తింటాం... ఇదీ అంతే!"


"అంటే...!"

"అర్థం చేసుకోలేనంత అమాయకులేంకాదు... బాయ్" విసురుగా వెనుతిరిగింది.

"అంటే... అధికారం లేని తను..." దూరమవుతున్న ఆమె రూపం నాకంటికిపుడు చీ పురుగులా కనిపించసాగింది.


'గులాబీ అందమైన పూవే! కానీ అందుకోవా లని ఆవేశపడితే — పూవుకి క్రిందఉన్న ముళ్ గుచ్చుకునే ప్రమాదముంది. ఏమైనా అందం 'బలి' కోరుకుంటుంది.'

## బాల రచయిత్రి



పాకిస్తాన్‌కి చెందిన నయన తార నూరానీ తన పదకొండవ ఏటనే రచయిత్రిగా మారింది. 'ఏ డ్రీమ్‌కమ్స్‌ట్రూ' ఆమె తొలి నవల. ఇప్పుడామె మూడవ నవలా రచనలో ఉంది. త్వరలో మన దేశంలో పర్యటించి పర్యటనానుభవాలను పుస్తక రూపంలో తీసుకురావలనుకుంటున్న నూరానీ నాకు ప్రేమ కథలంటే పడవని అంటోంది.


రూ: 1,50,000 బహుమతులు పొందండి!
(ఎంట్రీఫీజు లేదు)



| | | |
|---|---|---|
| 18 | 17 | 22 |
| 23 | 19 | 15 |
| 16 | 21 | 20 |

మొదటి బహుమతి: బజాజ్ స్కూటర్ లేదా వి.సి.ఆర్.

కన్సొలేషన్ ప్రైజు: కలర్ టి.వి. (600 రూ:లకే), లేదా జపాన్ మోడల్ నేషనల్ టూ ఇన్ వన్ (400 రూ:లకే) వైన్ స్కీంపైన పొందండి.

ఇక్కడున్న 9 గళ్ళను 16 నుండి 24వరకూ సంఖ్యలను ఒక సంఖ్యను ఒకసారే వాడి ఎటుకూడినా '60' వచ్చేట్లు నింపి 10 రోజుల లోగా మాకు అందేట్లు పంపాలి. మొదట అందిన 20 ఎంట్రీలకు ఫోటోగ్రాఫిక్ కెమేరా ఉచితం.

| | | |
|---|---|---|
| | | 23 |
| | 20 | |
| 17 | | |

AIR LINKERS (W-72)
P.B. No: 4918, S.J. Encl, NEW DELHI- 110 029